

# మల్లీశ్వరి

—శివల జగన్నాథరావు

సంధ్య పంచరంగుల దుస్తులు ధరించి మనోహరంగా ఉంది. వీధి ఆవరణలో మల్లెపందిరి మీదనించి సుత్తెనగాలి వస్తూ మనసుకి హాయిగా వుంటూంది. ఈ మధ్య నాటిన గులాబీమొక్క రెండు మొగ్గల్ని పెట్టింది. అవి గాలికి అటు ఇటు ఊగుతూ ఏవో ఊసులు చెబుతున్నట్టున్నాయి. అంతలో సంధ్య నిశాకాంతకు స్వాగతం పలికి తను తప్పుకొన్నది. అంతవరకు కలకలలాడుతూన్న ప్రకృతి స్తబ్ధంగా మారిపోయింది. వరండాలో వాలు కుర్చీలో కూర్చుని ప్రకృతిని తిలకిస్తూన్న నేను లేచి లైటు వేశాను.

“ఎవరు. మల్లి వచ్చిందా?” అంది లోపలనించి భారతి.

“మల్లి రాలేదు, భారతీ” అని చెప్పి, మళ్లీ ఆ కుర్చీలోనే కూలబడ్డాను.

“ఏమో. చప్పుడయితే వచ్చిందనుకున్నాను” అంది భారతి.

మల్లి రాకగురించి భారతే కాదు. నేనూ ఎదురు చూస్తున్నాను. మనసు మాత్రం మల్లి ఇంక రాదనే చెబుతూంది.

మల్లి మా పక్కింటి ఆఫీసరుగారి అమ్మాయి. మేము ఈ ఇంట్లో దిగి రెండేళ్లవుతూంది. ఆఫీసరుగారితో పరిచయం నాకు ఎప్పుడో అయింది గాని, వారి అమ్మాయితో పరిచయం ఏర్పడి ఆరు నెలలే అవుతూంది. ఆ ఉదయం, ఆదివారం ఉదయం కాబట్టి తొమ్మిదింటికి ఫలహారం, మరోమారు కాఫీ సేవించి, నిబ్బరంగా నడుస్తూ మార్నింగ్‌మ్యాటినీకి బయలుదేరాను. శ్రీనివాస్‌టాకీస్‌లో కొత్తగా విడుదలైన హిందీపిక్చరు చూడ్డం ఆ వేళ నా ప్రోగ్రాం. సినిమాకి పక్కింటి ఆఫీసరు గారు వచ్చారు. అంతకుముందు చాలా సార్లు కలిశాము గాని “ఓహో!” “కులాసా?” అనుకోడం, విడిపోవడం అంతమటుకే మా పరిచయం. ఇవాళ, సినిమాహాల్లో ఆఫీసరు నారాయణ ఎంతో ఆప్తుడిలా వ్యవహరించారు. చనువుగా కుటుంబ విషయా లడిగి తెలుసుకున్నారు. ఇళ్లకి వచ్చేస్తున్నప్పుడు “మీ వల్ల ఒక ఉపకారం కావాలి” అన్నారు.

“ఏమిటది” అన్నట్టు చూచాను.

“మా అమ్మాయి సెకండుఫారం చదువుతూంది. దానికి ఇంగ్లీషు,

లెక్కలు చాలా పూర్. . . మీరు అవి కొంచెం చెప్పిపెట్టాలి. . ."

తల ఆడించాను. నారాయణగారు నా చెయ్యి ఆప్యాయంగా నొక్కి వదిలారు.

"ఇంతకుముందు ఇద్దరు మా మల్లికి చదువు చెప్పి, తలలు పట్టుకొని, మా వల్లకాదని వెళ్ళిపోయారు. రావుగారూ! అంత మొండిఘటం ఠది! అయితే వాళ్ళు టీచర్స్‌కారు గనక వాళ్లకది లొంగక పోవడంలో వింతేం లేదు లెండి. మీ వల్లనే మా మల్లి చదువు మెరుగుపడాలి. అడగ్గానే ఒప్పుకున్నారు. థాంక్స్!"

నారాయణగారమ్మాయిది నేను పనిచేస్తూన్న బడి కాదు. ఆడపిల్లల బడి. బడినుంచి ఇంటికి వస్తున్నప్పుడూ, వెళుతున్నప్పుడూ ఆ పిల్లని చూడడం తప్పితే అందరు పిల్లల్లాగా అటు ఇటు తిరగడం ఆడుకోడం నేను చూడలే దెప్పుడూ.

మల్లి సన్నగా పొడుగ్గా రివటలా ఉంటుంది. ఒంటిరంగు చామనఛాయ అయినా ముఖంలో మంచికళ ఉంది. మెరుస్తూ ఉండే పెద్ద పెద్ద కళ్ళు, సన్నటిముక్కు-చూపరులనుఆకర్షిస్తాయి. మూతి బిగించి ఎప్పుడూ ఏదో ఆలోచిస్తున్నట్టు ఉంటుంది.

ఈ ఇంటికి వచ్చిన మొదట్లో నారాయణగారి భార్యతో సఖ్యం కలప టానికి భారతి ఎంతగానో ప్రయత్నిం చింది. "ఆఫీసరుగారి అర్ధాంగి" అంటే అదో మోజు! ఆవిడగారు మాత్రం ఆ వీలు పడనివ్వలే దీవిడకు! భారతికి అవమానమై పళ్ళు కొరుక్కుంది.

"ఎంత మొగుడు ఆఫీసరయితే మటుకు అంత గర్వం ఏమిటండీ? ఇంతోటి హోదా ఈవిడకేనా ఉన్నది? మనిషయ్యాక మర్యాదా, మప్పనా ఉండాలి. . ." ఇలా అస్తమానం వల్లించేది.

"ఆవిడ ఊసెందుకు నీకు? మళ్ళీ ఆవిణ్ణే తిట్టడం ఎందుకు?" అని మందలించాను.

ఆఫీసరు దంపతులకు మా గొడవ అక్కర్లేకపోయినా, వాళ్లింట్లో తెల్లారి లేస్తే జరిగే రభస మాత్రం మాకు వద్దనుకున్నా చెవుల పడుతూంది. గొల్లు మని, అతి దీనంగానూ ధ్వనించే పసి గొంతది. తిట్లూ, కేకలూ. . ." వద్దమ్మా. కొట్టకమ్మా. వద్దు నాన్నా. . వింటానాన్నా. మరెప్పుడూ అడగన్నాన్నా. కొట్టకమ్మా. వద్దమ్మా. . . అమ్మో! కొట్టకు! బాబోయ్. . ."

చెవులు బద్దలయిపోతాయనిపిస్తుంది. మెదడు దిమ్మెక్కి పోతుంది. మనసు బాధగా మూల్గుతుంది.

"ఏమిటి భారతీ ఈ న్యూసెన్సు?" అన్నాను విసుగ్గా.

"వినండి. . . ఎలా కొడుతున్నారో దాని గొంతే ఠది. ఆ ఒక్కత్తే పిల్లలా ఉంది. అయినా వాళ్లకి గుండెల్లేవు. వాళ్ల చేతులు పడ. . . ఎంతల్లరి చేస్తే మటుకుగొడ్డును బాదినట్టు బాత్తారా?"

పసిపిల్ల కేమన్నా భారతి విలవిల లాడిపోతుంది. పిల్లలు లేని మా ఇంట రెండు పిల్లులు, రెండు కుక్కలు నిక్షేపంగా సంసారాలతో నివాసం పెట్టు కున్నాయి. అవిగాక ఇంటినిండా పాపాయి బొమ్మలకాలెండర్లే! అయినా భారతి పిల్లలు ఎవరేనా వీధంట కుక్కపిల్ల నెత్తుకుపోతుంటే పిలిచి ఏదో తిండి పెట్టి తడివి పంపుతుంది. అట్లాంటి మనిషి ఆ పిల్ల గోలు గోలుమంటూంటే ఎల్లా ఊరుకోగలదు?

పక్కింట్లో పసిదాని ఆక్రందన విన్నప్పుడల్లా భారతి బిగుసుకున్న పిడికెళ్ళతో చెవులు మూసుకొనేది. అంత కంటే ఏం చెయ్యగలం?

నారాయణగారు కూతురి చదువు బాధ్యత నా చేతుల్లో పెట్టారు. మల్లి ముఖం చూసి నే నీ ట్యూషన్‌కి ఒప్పు కున్నాను గాని నారాయణగారిపై గౌరవంతో కాదు. తెల్లారిలేస్తే ఆ ఇంటివాటాన్ని వినటంవల్ల వారిపై నాకు, భారతికిలాగే సదభిప్రాయం లేదు. మల్లి మా ఇంటికి రాకుండానే తనపట్ల మాలో సానుభూతితో కూడిన అభిమా నాన్ని ఏర్పరుచుకొంది.

ప్రతి దినం సాయంత్రం గంటన్నర సేపు మల్లికి మా ఇంట్లో ఆ రెండు సబ్జక్టులూ చెప్పడానికి ఒప్పుకున్నాను. మల్లి పూర్తిపేరు మల్లీశ్వరిట. "నేను మాత్రం "మీ" వాళ్ళలా 'మల్లీ' అనే పిలుస్తాను" అని చెబితే ఫక్కుమని నవ్వింది మల్లి. మల్లి అంతలో బిగుసు కున్నట్లయిపోయి భయం భయంగానే చూచింది నా వేపు.

---

**పసిపిల్లల్ని ఎంత కట్టడిలో పెంచాలని ప్రయత్నిస్తామో అంతగా చెడిపోతారు. రాయల్లే ఉండిపోయే పిల్లలు మానసికం గాను, శారీరకంగాను ఎదగరు. కట్టడి పిల్లలను పిరికివాళ్లను చేస్తుంది, అసమర్థులుగా మారు స్తుంది. ప్రేమతో పిల్లల్ని పెంచడంలో ఉన్న సుఖవు దండించడంలో లేదు.**

---

"ఎందుకలా భయపడుతున్నావు?" అనడిగాను, ఆశ్చర్యపోతూ.

"నాన్న మాస్టారి దగ్గిర నవ్వకూడదు. అల్లరి చెయ్యకూడదు. కదలకుండా కూర్చోవాలని చెప్పేరు. మరిచిపోయి, నవ్వేను. మరెప్పుడూ నవ్వనిలా. కొట్ట కండి మాస్టారూ" అంది మల్లి.

'నా ఇంట నవ్వి, చిందులు తొక్కే పిల్లలే కరువయ్యేరమ్మా. నిన్నెలా నవ్వద్దని చెప్పను?' అనుకున్నాను.

ఆ పిల్లకి నా పట్ల తండ్రి ఏర్పరిచిన భయాన్ని పోగొట్టడానికి మొదట నిశ్చయించాను. బళ్ళోకూడా పిల్లలు వ్యర్థంగా భయపడటం, దండించబడటం నేను ఆమోదించను. పెద్దవాళ్ళు చెయ్యకూడని కొన్ని తప్పులు పిల్లలు నిరాక్షేపణగా చెయ్యవచ్చు నంటాన్నేను. అవే చిలిపి పనులు! హద్దు మీరనంత వరకు వాళ్లకి స్వేచ్ఛ ఉండాలి. రాయల్లే ఉండిపోయే పిల్లలు మానసికంగా, శారీరకంగాకూడా ఎదగరు. కట్టడి పసివాళ్లని భీరువుల్ని బలహీనుల్ని చేస్తుంది. వాళ్ళు అసమర్థులుగా తయారవుతారు. అసమర్థత అంగ విహీనత కంటె ఘోరమయిన లోటు అనా నా ఉద్దేశం.

ఎంతగా చెప్పినా మల్లి రెండు మూడు రోజులు నంగినంగిగా మాట్లాడడం, ఒదిగి కూర్చోడం, మాటిమాటికీ కళ్ల నీళ్ళు పెట్టుకోడం చేసేది. నాకు కొంచెం విసుగు వేసింది. అలా చెయ్య వద్దని గట్టిగా చెప్పాను.

"మీరేమో మామూలుగా ఉండ మంటారు. నాన్నగారేమో పుస్తకంలా కదలకుండా కూర్చోమంటారు." అంది మల్లి. ఆ పిల్లకూడా విసుగ్గానే పలికింది!

"మీ నాన్నగారిక్కడ లేరుగా. అందుకని నువ్వు పుస్తకంలా కూర్చో ఎక్కరలేదు" అన్నాను.

"ఇంతకుముందు నాకు చదువు చెప్పిన వాళ్లిద్దరూ నే నేం చేసినా నాన్నగారికి చెప్పేసేవారు" అంది మల్లి.

"అదా నీ భయం? నేను వాళ్లలా మీ నాన్నగారికి రిపోర్టు చెయ్యన్లే." అలాగ హామీ ఇచ్చాకగాని మల్లి ఉత్సాహంగా తయారవలేదు.

ఒక రోజు భారతి అడిగేసింది. "ఎందుకు పాపా, రోజూ నిన్నలా కొడతారు మీ అమ్మగారు?"

చకచకా పుస్తకాలు సంచిలోకి సర్దేసు కుంటున్న మల్లి చటుక్కున తలఎత్తి భారతివేపు కళ్ళు విప్పార్చి చూచింది.




చిత్రం—జి. భాస్కరస్వామి
(హనమకొండ)

చూస్తూండగా ఆ పెద్దకళ్లల్లో విస్మయం తొలగిపోయి దిగులు కమ్ము కున్నది. అంతలో అవి రెండూ సజలా లయ్యాయి! టప్‌టప్ మని రెండు నీటి చుక్కలు కళ్లనుండి పిక్కపరికిణీపై పడి చిందాయి. నాకు కొంచెం కష్టంగా తోచింది ఆ పిల్ల పరిస్థితికి. భారతి ఎందుకింత తెలివి తక్కువగా అడిగిందను కున్నాను.

"అల్లరి చేస్తావా, అంటే వద్దన్న పని?" భారతి ఆవాళ ఊరుకొనేటట్టు లేదు.

"ఆడుకొందికి వెళతానంటే కొడ తారు" అంది మల్లి.

అమాంతం భారతి దవడల్ని ఆమె చేతివేళ్లు నొక్కేశాయి.

'అదొక్కటే కాదు' అన్నట్టు మల్లి గబగబా చెప్పుకుపోయింది. "మా క్లాసు అమ్మాయిల ఇళ్లకి వెళతానంటే కొడతారు. వాళ్ళనికూడా మా ఇంటికి రానివ్వరు. బడి వదలగానే ఇంటికి వచ్చేయాలి. మా లమ్మ చేతికెప్పుడూ వాచీ ఉంటుంది. బడికైముకి కొంచెం ఎక్కువయితే ఇంతసేపెందుకయిందని తిడుతుంది. మా క్లాసుపిల్లలంతా చక్కగా ఒకరింటికి ఒకరు వెళతారు. కబుర్లు చెప్పుకుంటారు. సెలవులొస్తే ఆడు కుంటారు. నే నెప్పుడూ ఇంట్లోనే. బైటకి వెళితే చెడుసావాసాలు వస్తా యిట. నా కేమో ఒక్కర్తినే ఊసు పోదు. ఎంతసేపని పుస్తకాలు చదవను? పోనీ అమ్మేనా నాతో మాట్లాడదు. ఎప్పుడూ ఏదో పుస్తకం పట్టుకు కూర్చుంటుంది. అవి లేకపోతే అల్లికలు. నేను మాట్లాడితే అనవసర ప్రసంగా లంటూ కసురుతుంది. మరి తనేమో వాళ్ల స్నేహితులు ఎవరేనా వస్తే గంటల కొద్దీ వాళ్లతో కబుర్లు చెబుతుంది. వాళ్ళెదురుగాకూడా నన్ను తిట్టడమే. ."




చిత్రం - జి. భాస్కరస్వామి (హనమకొండ)

భారతి నోరు తెరిచేసి వింటూంది.

"నేను మంచిపిల్లని కాదుట. అమ్మా, నాన్నా చెప్పిన మాట వినను. వాళ్ళని ఎప్పుడూ వేధించటానికి బాధ పెడతాను. వాళ్ళెవరూ అమ్మ అలా చెబుతూంటే నా వేపు అదోలా చూస్తారు. అప్పుడు నాకు అమ్మని తన్నేద్దామనిపిస్తుంది. వాళ్ళ ఎదుటే చెబుతుండగానే ఒక్కు కొట్టేస్తే తెప్పి, వాళ్ళకి చూపించి "ఇదిగో చూడండి. ఈ బెత్తంతో ఎన్నిసార్లు కొడుతున్నారో చూడండి. ఈ దెబ్బ చూడండి. ఇప్పుడు చెప్పండి అమ్మని ఎవర్ని ఎవరు బాధ పెడుతున్నారో" అని చెప్పాలనిపిస్తుంది. అమ్మో. అలా చెప్పేస్తే ఇంకేమయినా ఉందా. . . వాళ్ళకేమో నిజం తెలిసిపోతుందని కోపం. నాకు దెబ్బలు తప్పవా యేమిటి? ఊహూ. మరి నాలుగు దెబ్బలే తగులుతాయి గదా. . ."

"అయ్యో! బెత్తంతోనా! ఏదీ దెబ్బ?" అంది భారతి చేతులతో గుండెలు పట్టుకొని, కళ్ళింతలు చేసి.

మల్లి చేయి చూపించి, వీపు చూపించింది. ఎర్రగా కమిలిపోయినట్టు నిలువుగీతలు గీసినట్టు ఉన్నాయి దెబ్బలు. భారతి కళ్ళు తడి అయ్యాయి. మల్లి కళ్ళు ఎరుపెక్కాయి.

"అసలు. . . అసలు. ఆ బెత్తమంటేనే నాకిలా. . . ఎప్పుడో అది విరిచేస్తాను ఎవరూ చూడకుండాను. ఒక్కోసారి వాళ్ళు నేను చెప్పింది నమ్మరు. పైగా ఇంటికి రానీయని ఉరికిస్తారు. . ."

మల్లి గబగబా చేతోటి కళ్ళు తుడిచేసుకుని, వెళ్ళిపోతూ "మాస్టారూ, చెప్పర కదూ?" అంది. చెప్పనన్నట్టు చెయ్యి ఊపాను.

"ఏమిటి చెప్పడం?" అంది భారతి.

"ఏమీ చెప్పకపోవటమే. నేను వాళ్ళ నాన్నతో చెబుతానని ఆ భయం. చెప్పను అని అభయం ఇచ్చాను."

* * *

మల్లికి ఇంగ్లీషు, లెక్కలు నేర్పటం కొంచెం అవస్థతో కూడిన పనే అయింది. ఇంగ్లీషు స్పెల్లింగులు పాటికి పది సార్లు దిద్దించినా తప్పులు రాస్తుంది. లెక్కలు రావు. లెక్కం మరిచి ఏదో సంఖ్య వేస్తుంది. తప్పు వచ్చి లెక్కంతా చెడుతుంది. "అలా కాదిలా. . ." అని చెప్పి, బోధపరిచేసరికి నాకు తల దిమ్మెక్కేమాట నిజం!

ట్యూషన్ చెప్పేది గంటన్నర అయ్యేసరికి స్ప్రింగుకాతలా ఎగురుతుంది మల్లి తల్లి పిలుపు! ఆ గంటన్నర లోనే చదువు కొంతసేపు. భారతితో మల్లికి కబుర్లు కొంతసేపు. ఇలాగయినా ఆ పిల్లకి కొంత సుఖం ఉంటుందని కొంత సమయం వదిలేసేవాణ్ణి.

మల్లి చెప్పిన కబుర్లలో తల్లిదండ్రుల వాళ్ళ ప్రవర్తనయ్యే తని చూస్తే మయినను నాకు ఆ భార్యాభర్తలిద్దరి మీద జాలి కలిగేది. నారాయణగారూ, భార్య ఇద్దరూ యూనివర్సిటీ అంతా చూసేసిన వాళ్ళే! 'పిల్లల్ని సంస్కారవంతంగా, అనుర్ప ప్రేమగా పెంచాలంటే కట్టుబాట్లు మరీ ఇంత దిట్టంగా ఉండాలా?' అనిపిస్తుంది. ఈ విధమయిన తల్లిదండ్రుల అసమర్థత కయినా దారి తీస్తుంది లేదా అతి మొండి తనానికయినా తోవ చూపుతుంది. ఎలాగైనా ఇది "వినాయకుణ్ణి చెయ్యబోతే కోతి అయిం"దన్న సామెత చాటంగానే తయారవుతుంది. మల్లి భవిష్యత్తు ఎలా ఉంటుందోనన్న శంక ఉండుండీ నన్ను అదిరిపడేలా చేస్తుంది. మల్లి సుఖంగా జీవించాలి. ఆమె భావి ఉజ్జ్వలంగా వెలగాలని కోరడం ఒక్కటే నేను చెయ్యగలిగేది.

నారాయణగారు నాలుగు రోజులకో సారి అడుగుతారు. "మా అమ్మాయి చదువెలా ఉంది మాస్టారూ, అల్లరి చెయ్యటం లేదుగదా?" అని.

"మీ అమ్మాయిని గురించి మీరు ఆదుర్దా పడక్కర్లేదు సార్. క్లెవర్ గర్ల్. ఎంతో బుద్ధిమంతురాలు" అని జవాబిస్తున్నాను.

* * *

'ఏమి క్లెవరో. ఏమిటో. చెప్పిన మాట వినదు. జగమొండి' అనుకొంటూ వెళ్ళిపోతాడాయన!

ఆనాడు బడినుంచి అలా బజార్లోకి వెళ్ళి, బాగా చీకటి పడ్డాక ఇంటికి వెళ్ళాను.

"మల్లి వచ్చి ఇప్పుడే వెళ్ళింది' అని చెప్పింది భారతి.

"పుస్తకాలు తీసుకురాలేదా? ఇవాళ చదువుకోను అని చెప్పటానికి వచ్చిందా?" అడిగాను.

"పుస్తకాలూ లేవు. చదువూ లేదు. ఇది వినండి. మల్లి ఇందాక ఇంటినుంచి రాలేదు. సినిమాకి వెళ్ళి వస్తోంది.

"అదేమిటి. . .?"

"వాళ్ళ క్లాసుపిల్ల హెలెన్ట. రెండు రోజులయి సినిమాకి వెళదాం. సినిమాకి వెళదాం అని చెవిలో ఇల్లు కట్టుకు పోరుతూందిట. మల్లికి సినిమాలంటే చాలా ఇష్టంట. వాళ్ళ అమ్మా నాన్నా సినిమా పేరెత్తితే బెత్తంతో చేస్తారట. 'కానీ వాళ్ళు వెళతారా?' అని అడిగాను. ఆయన, ఆవిడ నెలకు మూడుసార్లు రెండో ఆటకి, పనిమనిషికి ఇంటినీ, మల్లినీ అప్పగించి వెళతారట. 'పిల్లలు సినిమాలు చూడకూడదు. పాడైపోతారు' అని చెప్పి తిడతారుట, మల్లిని. హెలెన్ వారానికో సినిమా చూస్తుంది. అందులో సగం కథలన్నీ మల్లికి చెబుతుంది. ఇప్పుడు ఊళ్ళోకి కొత్త సినిమా వచ్చిందిట. 'నా దగ్గిర మనిద్దరికీ సరిపడే డబ్బులున్నాయి. నేను పెడతాను. నువ్వివాళ రా మల్లీ. కొత్త సినిమా బావుందని మా మావయ్య చెప్పేడు. నీకు భయమయితే మా ఇంటికొచ్చి నేను మా అమ్మగారితో చెబుతాన్లే. చెప్పు. వస్తావా?' అని ఊదర గొట్టింది హెలెన్. టిక్కెట్లు కూడా పెడతానంటూంది హెలెన్. అమ్మతోవచ్చి చెబుతానంది తరవాత. వద్దులేదనుకుని మల్లి తల ఊపింది. ఇద్దరూ రెండో పూట బడి ఎగ్గొట్టి మ్యాటినీషోకి వెళ్ళారు. సినిమా అయిపోయాక ఇంటికి వచ్చి తల్లికి చెబుతానన్న హెలెన్ లోపలో హడావిడిగా తనింట్లోకి తుర్రుమంది. పాపం, మల్లి దడదడ మంటూన్న గుండెలతో బయలుదేరింది. ఆ పిల్లకి ఇంటికి వెళ్ళాలంటే భయంగా ఉందిట. మనింట్లోకి దూరింది. ఇదంతా చెప్పి 'మీరు మా ఇంటికి వచ్చి చెప్పండి. మీతో కలిసి వెళ్ళానని చెప్పండి' అంది. మొదటే నాకూ ఆవిడకూ పడలేదు. ఇంత ఇప్పుడు మల్లి చేసిన ఈ పనికి మధ్య ఎక్కడ పడను? మాటకి మాట. రభస ఎందుకని ఊరుకున్నాను. మల్లి కాసేపుండి వెళ్ళిపోయింది" అంది భారతి.

పక్కింట్లోంచి మల్లి ఏడుపూ, వాళ్ళమ్మగారి తిట్లూ వినబడుతున్నాయి.

మరునాడు ఉదయం కాఫీ ఇస్తూ, "ఏడుపుని వేశానండీ. తింటే నాలుగు దెబ్బ తినేదాన్నిగాని అన్న మల్లి చెప్పినట్టు ఎవరికి వినబడే దాటెండి లేదుట. పాపం, రాత్రంతా మల్లి ఏడుస్తూనే ఉంది. అయినకూడా కొడుతున్నారనుకున్నా. . ." అంది భారతి.

ఆనాడు మల్లి ట్యూషన్కి రాలేదు. మరునాడుకూడా రాలేదు.

ఈ రెండు రోజులయి ఆ ఇల్లు ఇదివరకెప్పుడూ ఉండనంత నిశ్శబ్దంగా ఉంది! ఈ మారు చేసిన కొంటెపనికి తల్లిదండ్రులు విధించిన శిక్ష మల్లిని బుద్ధిమంతురాలిని చేసి ఉంటుం దనుకున్నాను. అయితే ట్యూషన్ కెందుకు రాలేదు? మల్లికి ఇంక ట్యూషన్ అక్కర్లేదనుకున్నారు కాబోలు! ఆ రెండు నెల్లకీ జీతాలు బాగానే ఇచ్చాయని తెలుసుకుని వెళ్ళిదని ఉంటారు. అలాఅని నాతో చెప్పొచ్చు బాగుంటుంది అనుకున్నాను.

నారాయణగారు ఈ మధ్య ఎక్కడా కనిపించటం లేదు.

భారతి మల్లి మా ఇంటికి రావటం లేదని గింజుకోవటం మానలేదు.

వాళ్ళింటికి వెళ్ళి కనుక్కోవచ్చుగాని, ఇదివరకెప్పుడూ వెళ్ళనందువల్ల వెళ్ళనిష్టపడటం లేదు నాకు. భారతి మల్లి రెండుపూటలా బడికి వెళ్ళి వచ్చేట్టు ముందుగా గమనిస్తూ కాపుకాస్తోంది. ఆ పిల్ల బడికికూడా వెళ్ళటం లేదని తెలిసింది.

ఆదివారం మధ్యాహ్నం కూర్చుని

(క్రిందటి సంచిక తరువాయి)

## సత్యాగ్రహి

బాలప్రభ

దక్షిణాఫ్రికాలో ఉండగానే గాంధీజీపై రస్కిన్, టాల్‌స్టాయి, థోరో మొదలయిన మహానుభావుల ప్రభావం బాగా పడింది. ఈ మహనీయుల ఆశయాలను ఆచరణలో పెట్టేందుకుగాను ఆయన ఫీనిక్స్ సెటిల్‌మెంట్, టాల్‌స్టాయి ఫార్మ్ అనే ఆశ్రమాలను ఏర్పరిచి, తన అనుచరులతో నగరానికి దూరంగా నివసిస్తూ, నిరాడంబరమైన జీవితాన్ని గడపడం ప్రారంభించారు.

కస్తూరిబా, గాంధీజీతో ఫీనిక్స్ సెటిల్‌మెంటులో ఉండే రోజుల్లో ఒక విచిత్రమైన సంఘటన జరిగింది. కేప్ సుప్రీమ్ కోర్టు న్యాయమూర్తి సెయర్లి ఒక విచిత్రమైన తీర్పు ఇచ్చారు. దాని ప్రకారం దక్షిణాఫ్రికాలో పెళ్ళిళ్ళ రిజిస్ట్రార్‌దగ్గిర రిజిస్టర్ కాబడిన వివాహాలు మినహాగా మిగతా వేవీ చట్టబద్ధమైనవి కావు. దీని ప్రకారం హిందూ, మహమ్మదీయ సంప్రదాయాల ప్రకారం జరిగిన వివాహాలన్నీ చట్టవిరుద్ధాలయిపోయి, ఆ భార్యాభర్తలకు చట్టరీత్యా బాంధవ్యం లేకుండా పోతుంది. ఈ తీర్పు దక్షిణాఫ్రికా లోని భారతీయుల్లో కల్లోలాన్ని రేపింది. పైగా, ప్రభుత్వం ఈ తీర్పును సమర్థిస్తూ చట్టం చేయ బోతూందికూడా.

ప్రభుత్వం భారతీయులకు చేస్తున్న ఈ అన్యాయం గాంధీజీని ఎంతగానో బాధ పెట్టింది. దీనిని ప్రతిఘటించడం ఎలా? గాంధీజీ మస్తిష్కం వేడెక్కిపోయింది.

* * *

వంటగదిలో కస్తూరిబా రొట్టె చేస్తూంది. రజ్జీభాయ్ పటేల్ ఆమెకు సహాయం చేస్తున్నాడు.

అదే సమయానికి అక్కడికి వచ్చిన గాంధీజీ కూర్చుంటూ అన్నారు:

"ఇది విన్నావా?"

"ఏమిటి?" అంది మామూలుగానే కస్తూరిబా.

"అయితే, నీకు తెలియదన్నమాట. ఈ రోజునుంచి నువ్వు నా భార్యవు కావు."

అది విని నవ్వుతూ అంది కస్తూరిబా: "ఏమరన్నా నా మాట? ఎప్పుడూ ఏదో కొత్త విషయాలు కనిపెడుతూనే ఉంటారు మీరు."

"నేను కనిపెట్టలేదు. మన ప్రభుత్వమే కని పెట్టింది. క్రైస్తవ సంప్రదాయం ప్రకారం పెళ్ళయినవాళ్ళే భార్యాభర్తలట. మిగతావాళ్ళు కారట."

ఈ మాటలకు కస్తూరిబా ముఖం ఎర్రబడింది.

"ఈ మాటలకు అర్థం లేదు."

"నిజమే! నేనూ అదే అంటున్నాను. కాని, ప్రభుత్వం ఒప్పుకోవడం లేదు."

గాంధీజీ చెప్పదలుచుకున్నదేమిటో, రజ్జీభాయ్ పటేల్‌కు కొద్దికొద్దిగా అర్థమవుతూంది. చిన్నగా నవ్వుకుంటున్నాడతడు.

"అయితే, ఇప్పుడు ఏం చెయ్యాలి?" ఆత్రతగా అడిగింది కస్తూరిబా.

"అదే ఆలోచిస్తున్నాను. సత్యాగ్రహం తప్పదు."

"నిజమే! తప్పదు" అంది కస్తూరిబా, ఆయనకు భరోసా ఇస్తూ.

"అయితే, ఈ చట్టంవల్ల స్త్రీ పురుషు లిద్దరికీ నష్టమే. సమానంగా దెబ్బ తింటారు. అందుచేత సత్యాగ్రహం ఇద్దరూ చెయ్యాలి."

"స్త్రీలు కూడానా?"

"ఔను."

"మరి, వాళ్ళను జైళ్ళలో పెట్టరూ?"

"ఎందుకు పెట్టరు?"

"స్త్రీ జైలుకు వెళ్ళవచ్చునా?"

"ఎందుకు వెళ్ళకూడదు? పతిని అనుసరించడమే సతి ధర్మం. భర్త జైలుకు వెళుతున్నప్పుడు భార్య మాత్రం జైలుకు ఎందుకు వెళ్ళకూడదు? పతివ్రతల కథలు ఏమిటి?"

కస్తూరిబా ముఖాన్ని జాగ్రత్తగా గమనిస్తున్నారు గాంధీజీ.

ఆమె ఆలోచిస్తూంది.

ఆమె ఆలోచించి చెప్పేదేమిటో గాంధీజీకి తెలుసు. మారుమాటాడకుండా అక్కడనుంచి వచ్చేశాడాయన.

* * *

మాటవరసకి కస్తూరిబాను కదిపిచూచారే కాని, ఆమె సత్యాగ్రహంలో పాల్గొనాలని గాంధీజీకి లేదు. సత్యాగ్రహంలో పాల్గొనేవా రెవరయినా పూర్తి ఇష్టంతో పాల్గొనాలి. నిర్బంధంతో కాదు. తా నేమన్నా అనుకుంటా డేమోనన్న తలంపుతో కస్తూరిబా ఉద్యమంలో ప్రవేశిస్తే, అంతకన్నా అనర్థం మరొకటి ఉండదు. తను చేస్తున్న పనిమీద విశ్వాసం లేని వ్యక్తి ప్రజా సేవకురాలు కాలేదు. జైలులోని పరిస్థితులు దుర్భరంగా ఉన్నాయనో, జైలు అధికారుల ప్రవర్తన క్రూరంగా ఉందనో భయపడి, తను చేసిన పని తప్పే అని ఒప్పుకుని జైలునుంచి వచ్చేస్తే తన పరువు ఏం కావాలి?

అన్నీ ఆలోచించి టాల్‌స్టాయి ఫారమ్ ఆశ్రమంలో ఉన్న ఇద్దరు సోదరీమణులకు కబురుచేసి, ఈ

---

# కుంకుమరేఖ

కోడూరి లీలావతీదేవి

మంత్తి బెస్సు ప్రేమరస్సు దిద్దుతున్నాను. భారతి వెరట్లో ఏదో చేస్తున్నదల్లా పరిగెత్తుకువచ్చి "ఇలా రండొక్కసారు." అని నా చెయ్యి పట్టుకు గబగబా అటు లాక్కు వెళ్ళింది. వెరట్లో ఆఫీసరుగారి గోడమీ గోడకలిసే దగ్గర నుంచున్నాము. వాళ్ళింట్లోంచి వస్తూగా రోదన వినిపిస్తూంది . . సందేహం లేదు. అది ఆవిడ గొంతే!

నా ఒళ్ళు ఝల్లుమన్నది.

బట్టలు వేసుకొని త్వరత్వరగా ఇంట్లోంచి పరిగెత్తాను, "నువ్వుండు, నేను ఏం జరిగిందో చూచివస్తా"ని భారతికి చెప్పాను. పచ్చడాబా. అరుగు మీద అటు ఇటు రెండు స్తంభాలు. ఒక్క గెంతులో ఆ నాలుగు మెట్లూ ఎక్కేశాను. "మాస్టారూ. . ." అని పిలిచాను. ఒక్క ఉదుటున ఇంట్లోకి పోవాలంటే— వెధవది ఈ సభ్యత ఒకటి అడ్డు వస్తూంది. ఎవరూ పలక లేదు. గుండెలు గుబగబా కొట్టుకుంటు న్నాయి. ఆ సమయంలో అక్కడ ఘనీభవించిన నిశ్శబ్దాన్ని భరించలేక భయం వేసింది. లోపలనించి బూట్ల టకటక వినిపించి క్రమంగా దగ్గరయింది. నల్లటి క్రాపింగు. కళ్ళద్దాలు. చిన్నముఖం . తెల్లటిబట్టలు. చేతిలో మడిచిన స్టెత స్కోప్! నన్ను చూసి చూడనట్టు వెళ్ళి పోయేడాయన. మళ్ళీ ఎందుకు ఇల్లు కదలటంలేదో తెలిసింది. వెయిట్ చెయ్య లేదింక. అరుగు దాటితే పెద్దహాలు. అటు ఇటు గదులు. ఆవిడ గొంతు వినిపిస్తున్న గదిలోకి నడిచాను.

ఆ గదిలో వారగా వేస్తున్న మంచం మీద మళ్ళీ కళ్ళు మూసుకుని పడుకొని ఉంది. కంఠందాకా దుప్పటి కప్పి ఉంది. ముఖం బాధాపూరితంగా ఉంది.

నారాయణగారు అక్కడే ఉన్నారు! తల పట్టుకుని కూర్చున్నారు.

నా వేపు ఆందోళనగా చూచారు. అక్కడనించి లేచి గబగబా మరో గదిలోకి వెళ్ళారు. నా కంతా అయోమయంగా ఉంది.

ఆవిడ రెండు చేతుల్లోను ముఖం దాచుకుని రోదిస్తూంది. మళ్ళీ పడుకున్న మంచంకోడుకు ఉండి ఉండి తల కొట్టు కుంటూంది. నారాయణగారు వెళ్ళినంత వేగంగానూ వచ్చారు.

అతని చేతిలో బెత్తం ఉంది!

అది నా చేతుల్లో ఉంచి తన చేతులు రెండూ చాచారు. అతనేదో చెప్పాలనుకుని చెప్పలేకపోతున్నారు. కంఠం, పెదిమలు వణుకుతున్నాయి.

నా చేతుల్లోంచి బెత్తం పడిపోయింది. అది అతను తీసుకున్నారు.

రెండు చేశారు.

నాలుగు చేశారు.

ఎనిమిది చేస్తున్నారు. . .

చరచరా మంచం దగ్గిరికి వెళ్ళాను. మళ్ళీ ముక్కు దగ్గర వేలుంచి చూచి, ముక్కలవుతూన్న ఆ కొత్తందంక చూచి, ఈ గుండె చిక్కపట్టుకుని, అక్కడి నుంచి పరిగెత్తాను. ★